**మహారాష్ట్ర శైక్షణిక పరిశోధన మరియు ప్రశిక్షణ పరిషద్, మహారాష్ట్ర, పుణె**

**నిపుణ్ భారత్ అధ్యయన అభ్యాస సర్వేక్షణ**

**విషయం : ప్రథమ భాష (తెలుగు) – తరగతి : ఐదవది**

---

**అధ్యయన ఫలితం నం. 1 :** పరిచిత పరిచ్ఛేదం ఉదా. కథ/కవితలు మొదలైన విషయాలను గూర్చి సంభాషిస్తారు. ప్రశ్నలు అడుగుతారు విషయం, చిత్రాలు మరియు పాత్రలను గూర్చి తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తారు. తెలిసిన కవితలు, కథల విషయమై ప్రశ్నలు అడుగు తారు. అందులోని పాత్రలు, కథలను గూర్చి తమ అభిప్రాయాన్ని చెబుతారు. (LM 410)

**ఉపాధ్యాయులకు సూచనలు :**

- ఉపాధ్యాయులు కవితను రాగయుక్తంగా, లయబద్ధంగా పాడి వినిపించాలి.
- కవిత చదివేముందు, విద్యార్థులందరు కవిత శ్రద్ధగా వినాలని తర్వాత కవితను గూర్చి ప్రశ్నలు అడుగుతానని సూచన ఇవ్వండి.
- ప్రతి విద్యార్థికి కవితను వినిపించి తర్వాత కవితపై ఆధారపడి కిందనిచ్చిన ప్రశ్నలు అడగండి.
- ఒక ప్రశ్నకు జవాబు ఇవ్వడానికి విద్యార్థికి 10 సెకండ్ల సమయం ఇవ్వండి. ఒకవేళ ఏ విద్యార్థి అయిన 10 సెకండ్లలోపు జవాబు చెప్పకపోతే, తర్వాత ప్రశ్న అడగండి.

**పరిచ్ఛేదం :**

కలిసి మెలసి చిన్న పిల్లలు, ఆడుచుండిరి ఆటలెన్నో
ఎండవేడిమి ముదరగా, ఎండె వారిగొంతులు.
నీరు తాగనూతి కడకు, వారు వచ్చి చేరిరి
'చేద' లేక నూతివద్ద, చుట్టు కలియ చూచిరి.
అంతలోన బాలుడొకడు, సుంత మెదడుకు పదును పెట్టె
చెంత తాటికమ్మ దెచ్చి, చేద నిట్టె కట్టిచూపె.
తలకు చుట్టుకున్న 'గుడ్డ, తాడు లాగ చేసెను.
చేదవేసి నీరు తోడి, చెలుల దాహము తీర్చె.
"ఉపాయముంటే ఊళ్ళేలొచ్చు!"

| ప్రశ్న | జవాబు |
|---|---|
| 1) చిన్నపిల్లలు ఏమి చేయుచుండిరి? | ఆటాలాడుచుండిరి. |
| 2) పిల్లల గొంతులు ఎందుకు ఎండిపోయెను? | ఎండవేడిమికి |
| 3) పిల్లలు నీరు త్రాగుటకు ఎక్కడికి వెళ్ళిరి? | నూతి కడకు |
| 4) ఈ కవితనుండి నీవునేర్చుకొనిన నీతి ఏమి? | ఉపాయముంటే ఊళ్ళేలొచ్చు |
| 5) కింది వాటిని వరసక్రమంలో అమర్చుము. గొంతులు ఎండుట, చేద తయారు చేయుట, ఆటలాడుట, నూతికడకు వచ్చుట, నీరు త్రాగుట. | ఆటలాడుట, గొంతులు ఎండుట, నూతికడకు వచ్చుట, చేదతయారు చేయుట, నీరుత్రాగుట. |

**మూల్యాంకన రుబ్రిక్ :**

| ప్రమాణాలు | శ్రేణి |
|---|---|
| కవిత విన్న తర్వాత 4 నుండి 5 ప్రశ్నలకు సరియైన జవాబులిస్తారు. | 3 |
| కవిత విన్న తర్వాత 2 నుండి 3 ప్రశ్నలకు సరియైన జవాబులిస్తారు. | 2 |
| కవిత విన్న తర్వాత ఒక ప్రశ్నకు సరియైన జవాబులిస్తారు. | 1 |
| కవిత విన్న తర్వాత ప్రశ్నలకు జవాబులిచ్చునపుడు సంకోచిస్తారు / లేదా ఏ ప్రశ్నకు గూడా సరియైన జవాబు ఇవ్వలేదు. | 0 |

**అధ్యయన ఫలితం నం. 2 :** తగినగతితో సరియైన ఆరోహణ-అవరోహణాలతో తెలిసిన పరిచ్ఛేదాన్ని చదువుతారు. (LM 407)

**ఉపాధ్యాయులకు సూచనలు :**

- ఉపాధ్యాయులు విద్యార్థులకు పరిచ్ఛేదం ఉన్న కార్డుషీట్ చదవడానికి ఇవ్వండి.
- విద్యార్థికి పరిచ్ఛేదమును శ్రద్ధగా చదవమని చెప్పండి, పరిచ్ఛేదం చదివిన తర్వాత ప్రశ్నలు అడుగుతానని సూచించండి.
- విద్యార్థికి ఏదేని పదం చదవడానికి 5 సెకండ్లకంటె ఎక్కువ సమయం ఇవ్వరాదు. చదువునపుడు తడబడినచో, తర్వాత పదం చదవమని చెప్పండి.

**చిహ్నసంకేతాలు :**

1) తప్పుగా ఉచ్చరించిన పదం లేదా చదవలేని పదాన్ని (/) ఈ చిహ్నంతో గుర్తించండి.

2) సరియైన విధంగా చదివిన పదానికి (∅) ఇలా గుర్తించండి.

**పరిచ్ఛేదం :**

పైకప్పు కిందనున్న గోడపై కొంత ఖాళీస్థలం ఉంది. ఒకరోజు ఒక పిచ్చుక అక్కడ గూడు నిర్మించడం ప్రారంభించింది. గడ్డి, దూది, పుల్లలు ఇలా పిచ్చుక అవి ఇవి ముక్కుతో తీసుకరావడం కనిపించింది. గోడపై గడ్డి వేలాడుతు సందులోనుంచి కనిపించసాగింది. పిచ్చుక అక్కడ గ్రుడ్లు పెట్టి ఉంటుంది. ఒకరోజు గోడపైనుండి కిచకిచ అని వినిపించసాగింది. పిచ్చుక పిల్లలు రోజంతా అరుస్తుంటాయి. పిచ్చుక, పిల్లలకు ఆహారాన్ని అందించేది. ఇలా రోజులుగడిచాయి. తర్వాత ఒకరోజు అకస్మాత్తుగా పిల్లలు కిచకిచ అని అరవడం ఆగింది. పెద్ద పిచ్చుక రావడం ఆగిపోయింది. ఏమై ఉంటుందా? అని నిచ్చెన వేసుకొని గోడపై చూసేసరికి గూడు ఖాళీగావున్నది.

**మూల్యాంకన రుబ్రిక్ :**

| ప్రమాణాలు | శ్రేణి |
|---|---|
| నిర్ధారిత సమయంలో 50 నుండి 70 పదాలు తప్పులు లేకుండా చదవగలరు. | 3 |
| నిర్ధారిత సమయంలో 25 నుండి 49 పదాలు తప్పులు లేకుండా చదవగలరు. | 2 |
| ఇచ్చిన సమయకంటె అధిక సమయంలో 10 నుండి 24 వరకు పదాలు సరిగా చదవుతారు లేదా కూడ బలుక్కొంటు తడబడుతు చదువుతారు. | 1 |
| ఏది గూడా సరిగా చదవలేరు లేదా ఏమి చెప్పరు. | 0 |

**అధ్యయన ఫలితం నం. 3 :** రకరకాల సాహిత్యాలలోని విషయాలు, సంఘటనలు, చిత్రాలు, పాత్రలు, శీర్షికలు వీటిగురించి చర్చిస్తారు. ప్రశ్నలు అడుగుతారు, తమ అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తారు. (దీనికై పై పరిచ్ఛేదాన్ని చదవించండి.)

**ఉపాధ్యాయులకు సూచనలు :**

- విద్యార్థి కథ చదవడం ఆపిన తర్వాత, వారి ముందున్న కథను వెంటనే వెనక్కి తీసుకోవద్దు.
- విద్యార్థి చదవగానే, కథపై ఆధారపడి ఒక్కొక్క ప్రశ్న అడగండి. ఒకవేళ విద్యార్థి 15 సెకండ్లలోపు జవాబు చెప్పడంలో విఫలమైనచో, ఆ ప్రశ్నకు 'జవాబు ఇవ్వలేదు' అని గుర్తుపెట్టి ముందుకెళ్ళండి.
- ప్రశ్న రెండు సార్లకు మించి అడగవద్దు. విద్యార్థిగనుక 'నాకు తెలియదు' అని అన్నచో, పర్యాయం 0/ తప్పుచిహ్నాన్ని పెట్టండి.

| ప్రశ్నలు | సరియైన జవాబు |
|---|---|
| 1) పిచ్చుక ఎక్కడ గూడు నిర్మించడం ప్రారంభించింది? | పైకప్పు కిందనున్న గోడపై |
| 2) పిచ్చుక గూడు నిర్మించుటకు ఏమేమి తీసుకవచ్చింది? | గడ్డి, దూది, పుల్లలు |
| 3) పిచ్చుక గూడు దేనికోసం నిర్మించి ఉండవచ్చును? | పిల్లలకోసం లేదా గ్రుడ్లు పెట్టడంకోసం. |

| ప్రశ్నలు | సరియైన జవాబు |
|---|---|
| 4) పిచ్చుకలకు పిల్లలు కలిగాయని కథలో ఏ వాక్యంను బట్టి తెలుస్తుంద? | ఒకరోజు గోడపై నుండి కిచకిచ అని వినిపించసాగింది. |
| 5) పిల్లల కిచకిచ ఆకస్మాత్తుగా ఎందుకు ఆగిపోయి ఉండవచ్చు? | పిల్లలు పెరిగి, ఎగిరి పోవడం మూలంగా అరుపులు, ఆగిపోయినవి. (విషయానికి అనుగుణంగా ఉన్న జవాబు స్వీకరించండి. |

**మూల్యాంకన రుబ్రిక్ :**

| ప్రమాణాలు | శ్రేణి |
|---|---|
| పరిచ్ఛేదాన్ని చదివిన తర్వాత 4 నుండి 5 ప్రశ్నలకు సరియైన జవాబులిస్తారు. | 3 |
| పరిచ్ఛేదాన్ని చదివిన తర్వాత 2 నుండి 3 ప్రశ్నలకు సరియైన జవాబులిస్తారు. | 2 |
| పరిచ్ఛేదాన్ని చదివిన తర్వాత కేవలం ఒక ప్రశ్నకు సరియైన జవాబులిస్తారు. | 1 |
| పరిచ్ఛేదాన్ని చదివిన తర్వాత ప్రశ్నలకు జవాబులిచ్చునపుడు సంకోచిస్తారు. లేదా ఏ ప్రశ్నకు గూడా సరియైన జవాబులివ్వలేరు. | 0 |

**అధ్యయన ఫలితం నం. 4 :** ఇతర లిఖిత సాహిత్యాలు ఉదా. వార్తాపత్రికలు, బాలసాహిత్యం చదువుతారు. అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తారు, దానిగురించి క్లుప్తంగా వివరిస్తారు. (LM 407)

**ఉపాధ్యాయులకు సూచనలు :**

- ఉపాధ్యాయులు పరిచ్ఛేదం రాసిన కార్డుషీట్ విద్యార్థులకు చదవడానికివ్వండి.
- విద్యార్థిని పరిచ్ఛేదాన్ని శ్రద్ధగా చదవమని చెప్పండి. చదివిన తర్వాత ప్రశ్నలు అడుగుతానని సూచనప్రాయంగా చెప్పండి.
- విద్యార్థి ఏ పదమైన చదువునపుడు 5 సెకండ్లకంటె ఎక్కువ సమయం తడబడినచో తర్వాత పదం చదవమని చెప్పండి.

**చిహ్నసంకేతాలు :**

1) తప్పుగా చదివిన లేదా చదవలేని పదాలను (/) ఈ చిహ్నంతో గుర్తించండి.

2) సరియైన విధంగా చదివిన పదాలను (∅) ఇలా గుర్తించండి.

**పరిచ్ఛేదం :**

**బజారులో వాహనాల రద్దీతో ప్రజల ఇక్కట్లు.**

దూధా, తా॥ ఆంబేగావ్ తే. 7 మే (మా విలేఖరిద్వారా) ఆంబేగావ్ తాలుకాలోని దూధా అనే ఊళ్లో ప్రతి శనివారం వారపుసంత జరుగుతుంది. ఇచ్చట జిల్లాలోనే అతిపెద్ద పశువులసంత ఈ బజారులో జరుగుతుంది. ఈ ఊరు చుట్టుప్రక్కల నుండి జనం ఈ బజారుకు వస్తారు. అంతేగాక రాష్ట్ర రహదారికి ఇరువైపుల చిన్న–చిన్న దుకాణాలు ఉండటంచేత బజారులో ఎల్లప్పుడు రద్దీ ఉంటుంది. ఈ రహదారిపైనే ద్విచక్రవాహనాలు నాలుగు చక్రాల వాహనాల రాకపోకల వలన రహదారి మరింత రద్దీగా అవుతుంది. ఈ రద్దీ తగ్గించే ప్రయత్నం చేయాలని ప్రజలు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. ఈ వివరాలన్ని ఇచ్చటి స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు.

విద్యార్థులు తప్పులు లేకుండా చదివిన పదాల సంఖ్య : ............ /70

చదవడానికి పట్టిన సమయం : .......... సెకండ్లు.

| ప్రశ్నలు | జవాబులు |
|---|---|
| 1) వార్తకు ఇచ్చిన శీర్షిక చెప్పండి. | బజారులో వాహనాల రద్దీతో ప్రజల ఇక్కట్లు |
| 2) బజారులో రద్దీ ఉండటానికి కారణం ఏమిటి? | రాష్ట్ర రహదారికి ఇరువైపుల చిన్న–చిన్న దుకాణాలు ఉండటంచేత |
| 3) బజారు సమస్యను గూర్చి ఎవరికి ఫిర్యాదు చేశారు? | ప్రభుత్వానికి |
| 4) వారపుసంత అనగా ఏమిటి? | వారానికొక్సారి జరిగేది వారపుసంత |
| 5) బజారులో రద్దీ తగ్గడానికి ఏం చేస్తే బాగుంటుందని పిస్తుంది? | తగిన జవాబును స్వీకరించండి. |

**మూల్యాంకన రుబ్రిక్ :**

| ప్రమాణాలు | శ్రేణి |
|---|---|
| పరిచ్ఛేదం చదివిన తర్వాత 4 నుండి 5 ప్రశ్నలకు సరియైన జవాబులిస్తారు | 3 |
| పరిచ్ఛేదం చదివిన తర్వాత 2 నుండి 3 ప్రశ్నలకు సరియైన జవాబులిస్తారు | 2 |
| పరిచ్ఛేదం చదివిన తర్వాత కేవలం ఒక ప్రశ్నకు సరియైన జవాబులిస్తారు | 1 |
| పరిచ్ఛేదం చదివిన తర్వాత ప్రశ్నలకు జవాబులిచ్చునుపుడు సంకోచిస్తారు లేదా ఏ ప్రశ్నకు గూడా సరియైన జవాబు ఇవ్వలేరు. | 0 |

**అధ్యయన ఫలితం నం. 5 :** లేఖనం, విరామ చిహ్నాలతో సహా చిన్న-చిన్న వాక్యాలు రాస్తారు. (LM 417)

**ఉపాధ్యాయులకు సూచనలు :**

- శ్రుతీలేఖనముకై వాక్యాలు చెబుతున్నపుడు విద్యార్థులకు అర్థం అయ్యేల ఉచ్చారణ, వేగంతో పదాలు చెప్పవలెను.
- ఒక వాక్యాన్ని మూడుసార్లు చదవండి.
    1) మొదటిసారి చదువుచున్నపుడు విద్యార్థులకు కేవలం వినమని చెప్పండి.
    2) రెండవసారి చదివిన తర్వాత రాయమని చెప్పి, తగినంత సమయం ఇవ్వండి.
    3) మూడవసారి చదివిన తర్వాత విద్యార్థులకు వాక్యాన్ని మళ్ళీ సరిజూసుకోమని చెప్పండి.

**లేఖన ప్రకరణము :**

ఒక రోజు కేశవరావు తన పిల్లలకు రెండ్రెండు రూపాయలిచ్చెను. పిల్లలకు సంతోషం అనిపించింది. ''పిల్లలారా, ఈ డబ్బుతో మీరు ఇల్లు నిండిపోవునటువంటి వస్తువును తీసుకరాగలరా? అని కేశవరావు అన్నాడు.

**మూల్యాంకన రుబ్రిక్ :**

| ప్రమాణాలు | శ్రేణి |
|---|---|
| అన్ని పదాలు/వాక్యాలు తప్పులు లేకుండా, విరామ చిహ్నాలతో సహా రాస్తారు. | 3 |
| అన్ని పదాలు/వాక్యాలు సరైన విధంగా ఉన్నాయి కానీ విరామ-చిహ్నాలు ఉపయోగించలేదు. | 2 |
| అన్ని వాక్యాల లేఖనంతో 4 నుండి 5 పదాలు సరైన విధంగా రాయలేదు. | 1 |
| ఒక వాక్యం గూడా సరిగా లేదు. | 0 |

❑❑❑